

KAPAALA DURGAM (Children's Folk Novel)
by DASARI SUBRAHMANYAM
కపాల దుర్గం
జానపద నవలా సమ్రాట్
దాసరి సుబ్రహ్మణ్యం
'ప్రమోద' పిల్లల మాసపత్రికలో ప్రచురించిన
మరో ఉత్కంఠభరిత సీరియల్ నవల ఇది!
హాస్య వ్యంగ్య చమత్కార సంభాషణలతో
ఆబాలగోపాలాన్నీ అలరించే కథాకథనం!
ప్రియతమ్; కిరణ్; మల్లేశ్వర్; మురళి; నీలి
చిత్రాలు ప్రత్యేక ఆకర్షణ!
కపాల దుర్గం
దాసరి సుబ్రహ్మణ్యం
కపాల దుర్గం
జానపద నవలా సమ్రాట్
దాసరి సుబ్రహ్మణ్యం

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 12. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 13. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 15. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 22. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 26. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 29. | **తెలుగు నాటక సాహిత్యం-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 31. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 32. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 34. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **దాసరి సుబ్రహ్మణ్యం కథలు** | 39 కథలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 38. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 39. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **మనిషి మరక** | అక్కినపల్లి సుబ్బారావు కథలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 41. | **ది ఎపిడమిక్ - హెచ్వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 42. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 40. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | **ఒకే ఒక్క మిథునం** *(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |
| 39. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.**
DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'.


వాహిని బుక్ ట్రస్ట్
"యద్భావం తద్భవతి"
ఇం.నెం. 1-9-286/2/P - (రామనగర్ గుండు దగ్గర)
విద్యానగర్ :: హైదరాబాద్ - 500044

సంపుటి : 11
సంచిక : 12
మార్చి : 2012

రచన ఇంటింటిపత్రిక

232

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : శ్రీరామరాజ్యం : సి(ని)ప్ప - స్టోరీబోర్డ్ :: చిత్రకారుడు : సురేష్ (చెన్నయ్)

చిరునామా : 1-9-286/2/P; "యద్దనపూడివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : వర్ధంతి వేళ ఘన నివాళి - ఎమ్వీయస్ ప్రసాద్ 84

## కథలు

జానకీ వసంతం - ఓగేటి ఇందిరాదేవి 22
అంతరంగం అట్టడుగున - సిహెచ్.వి.బృందావనరావు 27
కథాపీఠం కథ :
తారాదేవి కన్నీరు - జలంధర 35
చిదానందానికి చివరి మెట్టు - భాగవతుల రామారావు 51
ప్రాణం విలువ - మ. రుక్మిణీ గోపాల్ 57
వెంకటేశం-సంగీత-గర్ల్‌ఫ్రెండ్ - పెద్దాడ వెంకటేశ్వర్లు 61
రసనా నిన్నేమందునే? - ఎలక్ట్రాన్ 66
స్టాకింగ్ హార్స్ - కర్లపాలెం హనుమంతరావు 72
సరసకామేశం - సాయిలక్ష్మి 78

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## సీరియల్ రచనలు

కుజుడి కోసం - డాక్టర్ చిత్తర్వు మధు 12
పిల్లకోతి కిచకిచలు - వై. శేషతల్పశాయి 31
ఆకాశవాణిలో నా అనుభవాలు - డి. వెంకట్రామయ్య 94
అమెరి'కాకమ్మ'కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 97

## ప్రత్యేక రచనలు

లోకో భిన్న రచి - పాలెపు బుచ్చిరాజు 83

## శీర్షికలు

ఉత్తరరచన 6
పజిలింగ్ పజిల్-232 నిర్వహణ : సుధామ 8
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 34
సాహితీ వైద్యం - వసుంధర 43

వచ్చే సంచికలో ..... 'జ్యోతి' పిల్లకోతి కిచకిచలు - ముక్తాయింపు!
కొత్త సీరియల్స్ :: రామకాండం - కవనశర్మ :: శతృదేవోభవ! - వసుంధర

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**

*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

'శ్రీరామరాజ్యం' చిత్రం మరికొన్నాళ్లలో విడుదల కానుం దనగా మనసు పొరల్లో చాలా ఏళ్లుగా గూడు కట్టుకొని ఉన్న ఆలోచన ఫెటిల్లుమని ఉరమగా బాపుగారిని మీ కిష్టమై అంగీక రిస్తే స్టోరీబోర్డ్‌ని పుస్తకరూపంలో తెద్దామని ఉందని అడిగేను. పెద్ద మనసుతో ఆయన తమ అంగీకారం తెలియజెప్పేరు. స్టోరీబోర్డ్ ఫైల్సు రెండూ అందజేసేరు.

అదీ ప్రారంభం!

చాలా చాలా సార్లు వాటిని మళ్లీ మళ్లీ చూసేను.... తనివి తీరా చూసేను. మరోసారి చూడ్డం మొద లెడితే మళ్లీ కొత్తగా కన్పించి కొత్త కొత్త భాష్యాలు చెప్పసాగేయి. అంతా బాగుంది కానీ ఎలాంటి రూపురేఖలు ఇవ్వాలి అన్నది పెద్ద ప్రశ్న అయికూచుంది. అలా వారాలు గడిచిపోయేయి. చివరాఖరికి ఆలోచనలు ఒక సమగ్ర రూపం సంతరించుకున్నాక బాపు గారికి చెబితే సరేనని పచ్చజెండా చూపించేరు. దానికి కావల్సిన సరంజామా పోగుచేసి పెట్టడానికి తమ అసిస్టెంట్ కె.శ్రీనివాస రావుని పురమాయించేరు.

'శ్రీరామరాజ్యం' చిత్ర నిర్మాత శ్రీ యలమంచిలి సాయి బాబుగారు సహృదయంతో అడిగిన మెటీరియల్ అంతా అందే ఏర్పాటు చేసేరు.

ఆ విధంగా పుస్తకానికి కావల్సిన ముడి సరుకు సమకూ రింది. కానీ పాటల రికార్డింగ్ ఫొటోలు మాత్రం లభ్యం కాలేదు. అదొక తీరని లోటుగా మిగిలిపోయింది.

ఫిబ్రవరి 2వ తేదీన పని మొదలు పెట్టి 15వ తేదీన పూర్తిచేయడం జరిగింది. రమణగారి స్క్రిప్టు ప్రూఫులు సరి చూసి పెట్టింది శ్రీ సిహెచ్. వేణుగారు. పుస్తక రూపకల్పనలో నాతో బాటు శ్రమించింది శ్రీ పి. శ్రీనివాసమూర్తి. ఆ పధ్నాలుగు రోజులూ ఎలా గడిచాయో ఊహ కందని విషయం! తిరిగి చూసుకుంటే మా యిద్దరికీ 'ఇది మనమే చేశామా' అన్న అనుమానం కూడా కలిగింది. శ్రీరామభక్తుడు ఆవహించి ఈ కార్యం సానుకూలమయ్యేలా చేశాడనుకోవాల్సిందే!

ఇంత హడావుడీ పడింది శ్రీ ముళ్లపూడి వెంకటరమణగారి ప్రధమ వర్ధంతి నాడు తొలి రెండు కాపీలను చెన్నయ్‌లో ఉండే టట్లు చూడాలన్న తపనే! అదే రోజున 'శ్రీరామరాజ్యం' చిత్రం నూరు రోజులు పూర్తిచేసుకోవడం యాదృచ్ఛికం! దైవసంకల్పం!

ఈ పుస్తక ప్రచురణకు అన్ని విధాలా సహకరించి, కేవలం ఐదు రోజుల్లో ప్రింటింగ్ పనులు పూర్తిచేసి, పుస్తకాలను ఇరవైవ తేదీ నాటికే అందజేసిన కార్యశూరుడు 'చరిత' సుబ్బయ్యగారికి ఎన్ని కృతజ్ఞతలు చెప్పుకున్నా తక్కువే! పైగా 'పైసా వసూల్' రోజుల్లో లక్ష పైసలు కూడా లేకపోయినా లక్షలతో ముడిపడ్డ ఈ భారీ ప్రయత్నాన్ని పూర్తిచేయడానికి ఆయన ఇచ్చిన ప్రోత్సాహం, సహకారం విలువ కట్టలేనివి! ఎన్నటికీ మరువ రానివీనూ!

ఆ విధంగా 'శ్రీరామరాజ్యం : స్క్రిప్టు-స్టోరీబోర్డు' గ్రంథం మొదటి రెండు కాపీలూ చెన్నయ్‌లో చేరాల్సిన వారికి 24వ తేదీన చేరేయి! అదొక గొప్ప సంతృప్తిని మిగిల్చింది!

ఇక ఈ పుస్తకంలోని వివరాలను విహంగ వీక్షణంగా 100వ పేజీలో ప్రకటించడం జరిగింది.

ఈ తరహా పుస్తకం ఎప్పుడూ ఎక్కడా వచ్చిన దాఖలాలు లేవు. మన పాఠకులు సమాదరిస్తారనే అచంచల విశ్వాసం! చూదాం!

శాయి

**232**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

Yesterday I received all five editions from August to December at a time.

Thank you and "Wish You and Your faimily Happy Pongal"

with regards,
*K V S Sarma*
*(14h Jan, 2012) (Nizwa, Sultanate of Oman)*

*(Let us thank the concerned Postal Authorities for delivering them, by Surface Mail, even after several months. Both of us can do nothing for this inordinate delay. However Issues posted by Air Mail are reaching within Ten days. - Editor)*

## ఉత్తర రచన

రామాయణ భారతాలలోని మానవ విలువలను పండిత పామర మనోరంజకంగా ఆకాశవాణి నుండి తన గళంతో వినిపించారు శ్రీ ఉషశ్రీ. వయస్సు మళ్ళిన వారినే కాదు ఉడుకు వయసులోని విద్యార్థులని కూడా ఆయన కథాకథన శైలి ఆకర్షించింది, ఆయన వాక్కు నేటికీ తెలుగు నాటనేకాక, వివిధ దేశాలలోని దేవాలయాలలో ధ్వనిస్తోంది. తెలుగు నాట రామాయణ భారతాలు లేని ఇల్లు ఉండకూడదనే ధ్యేయంతో రామాయణ భారతాలని సరళ సుందరమయిన తెలుగులో రచించారు.దాదాపు గత నాలుగు దశాబ్దాల నుండి నేటికీ ఆ గ్రంథాలు లక్షల సంఖ్యలో ముద్రితం అవుతూ ఉన్నాయి.

రామాయణ భారతాలని ఈ తరానికి అందించడానికే ఈయన జన్మించారా అనిపించేలా వినిపించేది ఆయన కంఠం. అది ఆయనకి భగవంతుడు ప్రసాదించిన వరం. ఆ గళం, ఆ శైలి అనితరసాధ్యం.

అటువంటి శ్రీ ఉషశ్రీ ఇంతటి ఉన్నత స్థాయికి చేరడానికి వెనుక ఉన్న కథ ఏమిటి? ఒక వ్యక్తిగా ఉషశ్రీ ప్రత్యేకత ఏమిటి? ఆయన జీవిత విశేషాలు ఏమిటి?

శ్రీ ఉషశ్రీ కుటుంబ సభ్యులు, మిత్రులు కలిసి ఏర్పాటు చేసిన ఉషశ్రీ మిషన్–శ్రీ ఉషశ్రీ బయోగ్రఫీని విడుదల చేసే కార్యక్రమంలో ఉంది.

మీకు ఉషశ్రీగారితో ఉన్న జ్ఞాపకాలు, అనుభవాలు, వారితో ఉన్న ఫొటోలు, వారి ఉపన్యాసాలు... ఏవయినా సరే మార్చి 30, 2012 లోపుగా మాకు అందజేసి, సహకరిస్తారని కోరుతున్నాము.

Address : Dr. Gayatridevi, A.27, Dhanastra, 122, NP Marg, Colaba, Mumbai - 400 005

Vijayawada - Padmavati : 8008551233


Hyderabad - Dr.Jayanthi : 8008551232

ఆనవాయితీ ప్రకారం కాకుండా ఈ నెల సంచికను
మార్చి, 5న పోస్టు చేయడం జరిగింది. ఈ ఆలస్యానికి కారణాలు రెండు.




**‘స్క్రిప్టు –స్టోరీబోర్డ్’**

ఈ గ్రంధం తయారీ పనులు ఒక చిన్న కారణం!
వంగూరి చిట్టెన్ రాజుగారు రామకోటిలా రాయబడిన ఒక మంచి నవలను ఫిబ్రవరి
నెలాఖరుకల్లా సవ్యంగా ప్రింట్‌రెడీ కాపీ తయారు చేసిపెట్టమని
పీకలమీద కత్తి పెట్టడం అన్నది ముఖ్య కారణం!
సహృదయుడైన మంచి మిత్రుని కోరికను మన్నించక తప్పదుగదా!
రచనాభిమానులకు కలిగించిన అసౌకర్యానికి మన్నించగలరు!
– సంపాదకుడు




ఈ అపురూప పుస్తకానికి ఊహించిన విధంగానే అనూహ్య స్పందన లభిస్తోంది. కొందరు సాహితీప్రియులైతే షష్టిపూర్తి, గృహప్రవేశం, వివాహాది శుభకార్యాల సందర్భంగా *(బంధుమిత్రులకు శుభలేఖలతోనూ, శుభకార్యం రోజునా బహుమతిగా అందజేయడానికి)* వందల సంఖ్యలో కొనుగోలు చేసారు – చేస్తున్నారు. ఇలా భారీ సంఖ్యలో ఈ పుస్తకం కావాల్సిన వారు శుభకార్యానికి కనీసం వారం పది రోజుల ముందుగా ఫోన్ (040 – 2707 1500) ద్వారా తెలియజేస్తే సకాలంలో అందజేయడానికి సులువుగా ఉంటుంది.

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai<br>1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2012 Signature of the Publisher.

# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

ఇన్నెందుకుగానీ –

'జ్యోతి' నచ్చడానికి బోల్డు కారణాలున్నాయి. అందులో ఏడొందల పదకొండోదీ, పదివేల మూడు వందల ముప్ఫయ్ రెండోదీ, లక్షా పదమూడు వేల ఏడొందల యభై రెండోదీ అంటూ – అనుకుంటూ – ఇప్పటి దాకా కొన్ని చెప్పేను. అన్నీ చెప్పడానికి ఇక ఇక్కడ సాధ్యపడదు. అయినా ఓ మార్గం వుంది.

అది 'జ్యోతి' రజతోత్సవ సంచిక!

మామూలుగా విశాఖలో ఉద్యోగిస్తూ ఓసారి హైదరాబాద్ వచ్చినప్పుడు 'జ్యోతి' వాళ్ళాఫీసు కెళ్ళగా ఎడిటర్ లీలావతీ రాఘవయ్యగారబ్బాయి గాంధీ, 'సార్ జ్యోతి రజతోత్సవ సంచిక కోసం ఇద్దరు ప్రముఖుల చేత ఓ పాతిక ముప్ఫయ్ కథలు ఎంపిక చేయించి కంపోజ్ చేయిస్తున్నాం' అవటాని చెప్పేడు.

అప్పుడే లీలావతిగారు కూడా అక్కడి కొచ్చేరు.

"జ్యోతి అంటే కేవలం కథలే కాదు – చాలా చాలా విశేషాలున్నాయి కదా! అవి లేకుండా రజతోత్సవ సంచిక ఏమిటి?" అన్నాను.

ఏమనుకున్నారో ఏమో ఆవిడ – "అయితే ఆ సంచిక తయారు

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




'జ్యోతి రజతోత్సవ సంచిక'ను ఆవిష్కరిస్తున్న శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు. ఆన్‌లుకర్స్ : శ్రీమతి లీలావతీ రాఘవయ్యగారు మరియు తొలినాటి సంపాదకవర్గ సభ్యులు శ్రీ నండూరి రామమోహనరావుగారు.

కథాపీఠం

# తారాదేవి కన్నీరు

*జీవన మకరందానికి భ్రమించే భ్రమరం మనిషి. భ్రమరంలోనూ, భ్రమణంలోనూ భ్రమకే ప్రాముఖ్యమని తెలిసినవాడు మనీషి! – వసుంధర*

కొన్ని క్షణాలు.... జీవితంలో అనుకోని మలుపు తెస్తాయి. మనకు తెలియకుండానే రోలర్ కోస్టర్ రైడ్‌లో పడిపోతాము.

కొన్ని ఆలోచనలు మన జీవితపు సరళిని మార్చివేస్తాయి.... అప్పటిదాకా గుర్తించని అంతఃకవాటాలు తెరుచుకుంటాయి. కొన్ని సంఘటనలు.... మనం ఎందుకు పుట్టామో.... ఈ మహా విశ్వంలో మన ఉనికి గుర్తింపు ఎంతో తెలియచెబుతాయి.

అంతే.... ఆ తరవాత జీవితం మామూలుగా ఉండదు.

అట్లాంటి అనుభవమే జరిగింది చైతన్యకు.

✪ ✪ ✪

ఎయిర్‌పోర్ట్‌లో కాఫీ తాగుతూ ఆలోచిస్తున్నాడు చైతన్య.

గొప్ప బిజినెస్‌మాన్ అతను.... ఎక్కడ లాభమున్నదో అక్కడ బిజినెస్ ఓపెన్ చెయ్యగలిగిన సమర్ధత అతనికి ఉన్నది.

కొన్ని లక్షల డాలర్ల టర్న్‌ఓవర్ ఉన్న అతనికి ఈ మధ్య కాలంలో ఉలికిపాటు తప్పడం లేదు. ప్రపంచపు ఆర్థిక స్థితి అతని ప్రణాళికలను దెబ్బతీస్తోంది. కొంతమంది ఆహారంతోనూ, కొన్ని దేశాలు స్వార్థంతోనూ తీసుకునే నిర్ణయాలు ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తాయని, సామాన్యుణ్ణి నిస్సహాయుణ్ణి చేసేస్తాయని తెలియనవాడు కాడు అతను.

మరి అతనూ సామాన్యుడు కాడు. ఎవరో తన జీవితాన్ని కొత్త చట్టాలతో శాసించడానికి ఒప్పుకునే రకం కాదు.... ఎవరో తెచ్చిపెట్టే వినాశనాన్ని మామూలు మనిషిలా భరించడానికి సిద్ధంగా లేడు అతను.

అతని గొప్ప బిజినెస్‌ల వెనకాల చాలా అప్పు ఉన్నది. లాయర్ నోటీసులు ఉన్నాయి. చట్టపరం కాని వ్యవహారాలు చాలా ఉన్నాయి. కానీ, ఇవన్నీ బిజినెస్‌మాన్‌కు తప్పని వ్యవస్థలో ఉన్నాము మనం.

"ఎవరో పిలుస్తున్నారు మిమ్మల్ని..." – చైనీస్ వెయిటర్ చెప్పాడు.

వెనకకు తిరిగి చూశాడు చైతన్య.

నడి వయస్సులో ఉండే లామా.

ఆలోచిస్తూనే లేచి వెళ్ళాడు చైతన్య.

చైనా చుట్టుపక్కల లామాలతో పరిచయం అంత క్షేమకరం కాదు చైనీస్ గవర్నమెంటు దృష్ట్యా. మతాలు, రాజకీయాలు జీవితాలను విడివిడిగా శాసించి భయపెట్టుతూ ప్రపంచం అంతా జరుగుతూనే ఉన్నది.

కానీ – ఈ రెండింటిమధ్య ఒరిపిడికి టిబెట్ లాంటి దేశంలో సామాన్యులు అతలాకుతలమై పోతున్నారు.

"మీతో కొంచెం పని ఉన్నది.... బైటకు వెళ్లి మాట్లాడుకుందామా?!" – చాలా మర్యాదగా అడిగారు లామా.

మీరు ఎవరో నాకు తెలియదు. మరొక రెండు గంట్లో నాకు కనెక్టింగ్ ఫ్లైట్ ఉన్నది.... తప్పిపోతే...." – ఒదిలించుకునే ధోరణిలో అన్నాడు చైతన్య.

"మీ పన్లకు ఏమాత్రం ఆటంకం రానివ్వము.... సరేనా?! లాంజ్‌లోకి రాగలరా ప్లీజ్..."

అయిష్టంగానే అతని వెనక అడుగులు వేశాడు చైతన్య.

"నా పేరు రింపోచీ! మిమ్మల్ని మా గురువుగారు తీసుకు రమ్మన్నారు...."

"ఆయన ఎవరు? అసలు నేను మీకు ఎలా తెలుసు?!" – అనుమానంగా చూస్తూ అన్నాడు చైతన్య.

అతని కళ్ళు ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టాఫ్‌ను వెతుకుతున్నాయి.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**జలంధర**

# స్టాకింగ్ హార్స్

**మే** నెల. మధ్యాహ్నం. ఎండ మండిపోతోంది. ఆ వేడిమికి కాకులు కూడా బాదం చెట్టు కొమ్మల మీద, ఆకుల మాటున గుట్టుగా కూర్చునుండి పోయాయి. చలువచేసిన తెల్లటి వాయిల్ నేత చీరె... మేచింగ్ బ్లౌజులో రాధమ్మ అచ్చంగా రాక్షసులకు, దేవతలకు అమృతం పంచి పెట్టేందుకు దిగిన మోహినీదేవిలాగా ఉంది. కానైతే ఇప్పుడు ఆమె చేతిలో ఉన్నది అమృత భాండం కాదు... చెప్పుల జత!

చెప్పుల అలికిడయితే చిన్నారి బైటకొచ్చి గడప కడ్డం పడుతుందని అట్లా చేత్తో పట్టుకుని గేటు దాటిన తరువాత వేసుకుంది. రెండగల్లో రోడ్డు మీద కొచ్చి పడింది.

రోడ్డు మీద నర పురుగు లేదు. ఓ గోడ వారన నీడలో పడు కోనున్న రిక్షా అబ్బిని లేపి, "ఆణం మల్లిపేట వస్తావా?" అనడి గింది.

వాడు లేచి కూర్చుని, "ఏడు రూపాయలవుతుందమ్మా!" అన్నాడు.

"ఐదు చేసుకో" అంది రాధమ్మ.

"ఆరు ఇవ్వండి తల్లీ! ఉల్లిగడ్డ కూడా రెండు పెట్టందే పావు కిలో రావడం లేదు" అంటూ తలమీది గుడ్డ విప్పి మళ్ళీ కట్టు కుని రిక్షా గూడువేసి, "ఎక్కండమ్మా"! అన్నాడు.

రాధమ్మ ఎక్కి కూర్చోగానే బండి బయలుదేరింది.

రిక్షా లైబ్రరీ కూడా దాటకుండానే శ్రీనివాసరావుగారు కనిపిం చారు. బండి దిగి బాడుగిచ్చి పంపించేసింది రాధ.

శ్రీనివాసరావుగారితోపాటే ఆయన ఇంటిదాకా నడుచు కుంటూ వచ్చి వరండాలోని చెక్క బెంచీ మీద కూలబడి పోయింది.

"ఇదేంటమ్మాయ్... ఇంతవేళప్పుడు పడివచ్చింది మా ఇంటికా?! చల్లబడిన తరువాత రాకపోయావూ?" అన్నారాయన ఆశ్చర్యంగా.

శ్రీనివాసరావుగారు సారస్వత గ్రంథాలయం ధర్మకర్త. సుమారు అరవై, అరవయ్యయి దేళ్ళుంటాయి. మంచివాడుగా ఊళ్ళో మంచి పేరే ఉంది. రాధమ్మ పనిచేస్తున్నది ఆయన మేనేజింగ్ డైరక్టరుగా ఉన్న హైస్కూలులోనే.

నట్టింటి గడప దగ్గర నిలబడి చోద్యం చూస్తున్న ఆయన కూతురు కమలనడిగి ఓ గ్లాసెడు చల్లటి మంచినీళ్ళు తెప్పించుకుని తాగి స్థిమితపడిన తరువాత అంది రాధమ్మ – "బాబాయ్‌గారూ! మన స్కూలుకి ఆడిటింగు కొచ్చారే...ఆయన... పేరూ..."

"పరశురామ్మూర్తి... ఆయన పేరెందుకూ ఇప్పుడు?" అనడి గారు శ్రీనివాసరావుగారు.

రాధమ్మ తన భుజం సంచీలోనుంచి ఓ నోట్‌బుక్ తీసి, "ఈ పాటల పుస్తకాన్ని ఒకసారి ఆయనకు చూపించి పోదామనీ!" అంది రాధమ్మ.

"పాటల పుస్తకమా?! ఆయనేం చేసుకుంటాడు దాన్ని?" అని ఆశ్చర్యపోయారు శ్రీనివాసరావుగారు.

"బాబాయిగారూ! పరశురామ్మూర్తిగారు మంచి సంగీత ప్రియులు. మంచి మంచి కీర్తనలు కూడా రాసారుట ఆయన"

"అవునా... నాకు తెలీదే! అయినా ఇప్పుడీ పుస్తకం ఇంత అర్జంటుగా ఎండవేళన బడి ఆయనకు చూపించటానికి రావాలా?" అనడిగారు రావుగారు ఆశ్చర్యంగా.

రాధమ్మ అసలు విషయం బైటపెట్టేసింది.

"తప్పులేమైనా ఉంటే సరిదిద్ది పెడతారేమోనని తెచ్చాను బాబాయ్! మళ్ళా సాయంత్రం అయితే ఆడిటింగ్ పనిలో పడ తారు గదా! అప్పుడు అడిగితే బాగుండదేమోననీ..."

"ఎవరండీ అదీ?" అంటూ గదిలోనుంచి మాటలు వినిపిం చాయి.

అది పరశురామ్మూర్తిగారి గొంతే! ఇక్కడి మాటలన్నీ చెవిలో పడుతున్నట్లున్నాయి.

డోర్ కర్టెను తొలగించి తల లోపలికి పెట్టి పెద్దాయన ఏం చెప్పాడో....

"నిన్ను రమ్మంటున్నాడమ్మా!" అంటూ అదోరకంగా మొహం పెట్టుకుని తాను ఇంట్లోకి తప్పుకున్నారు శ్రీనివాసరావుగారు.

రాధమ్మ లోపలికి వెళ్ళి, "నమస్కారమండీ!" అంది.

వంటిమీద ఒక్క బనియనే ఉండటంతో కాస్త కంగారుగా లేచి నిలబడ్డాడాయన.

"ఇప్పుడే మొగం కడుక్కుని వస్తా! అలా కూర్చోండి!" అంటూ చిలక్కొయ్యకు తగిలించుకున్న చొక్కాను తీసుకుని బైటకి వెళ్ళి పోయారు రామ్మూర్తిగారు.

రాధమ్మ మంచానికి దగ్గరగా కూర్చీ లాక్కొని కూర్చుంది. రెండో కుర్చీ లేదు. అతను వస్తే మంచంమీదే కూర్చోవాలి. తప్పదు.

రిఫ్రెషయివచ్చి కూర్చున్న రామ్మూర్తిగారి చేతికి పుస్తకం అందిస్తూ చెప్పింది రాధమ్మ, "సార్! ఇది మా నాన్నగారు జీవించి ఉన్న రోజుల్లో ఆ ఏడుకొండలవాడి మీద రాసిన భక్తి కీర్తనలు. ఒకసారి వీలుచేసుకుని చదివి దోషాలు తోస్తే పరిహరించి పెట్టాలి మీరు"

"ఓహో... మీ నాన్నగారు కవా?" అంటూ ఆ పుస్తకం అందుకుని రెండు మూడు పేజీలు అటూ ఇటూ తిరగేసి చూసి ఆశ్చర్యంగా, "ఇందులోని సాహిత్యమంతా భావగాంభీర్యంగా ఉంది. పదాల తూగు సంగీత లయకు అనుగుణంగా సాగుతూంది. గానజ్ఞానం పుష్కలంగా ఉన్నవారికి తప్ప ఇంత నియంత్రణ సాధ్యం కాదు. మీ నాన్నగారి పేరు?" అనడిగారు పరశురామ్మూర్తిగారు.

రాధమ్మ అప్పుడు చెప్పింది, "నడింపల్లి నరసింహాచారిగారు సార్!"

"మీరు నరసింహాచారిగారి అమ్మాయా?!" అన్నాడాయన. ఆయన గొంతులో తేడా వచ్చేసింది అప్పుడే.

పుస్తకాన్ని మరోసారి అటూ ఇటూ తిరగేసి, "ఈ సాహిత్యంలోని గుణదోషాలను ఎంచటం నా శక్తికి మించిన పని. ఆచారిగారి సంగీతం వింటూ, పాటుకుంటూ ఎదిగిన వాళ్ళం మేము. ఆకాశవాణి ద్వారా వారు మాకు పరోక్షంగా గురువులు కూడా. మాష్టారిగారిలాగా వరికరాలంకారాలను సందర్భోచితంగా వాడే శక్తి సామర్థ్యంగలవారు అరుదు. అన్నమయ్య పెట్టిన ఒరవడి అది" అన్నారు రామ్మూర్తిగారు.

"పరికరాలంకారమంటే?"

"సందర్భానికి తగ్గట్లు విశేషణాలను ప్రయోగించే విశిష్ట లక్షణం. మీ నాన్నగారు సంగీత మహోపాధ్యాయులు. మీకూ కొంత ప్రవేశం ఉండి ఉండాలే?"

"ఏదో కొద్దిగా. మరీ అంత లోతుగా వెళ్ళే అవకాశం దక్కలేదు సార్! అందుకే అడుగుతున్నది"

'జయ జయ రామా సమర విజయ రామా!' అని అన్నమాచార్యులవారి ఆ కీర్తన మీకు గుర్తుందా?"

"ఆఁ... జయహర నిజభక్తి పారణ రామా! జలధి బంధించిన సౌమిత్రి రామా!" అని పాట ఎత్తుకున్న రాధమ్మని మొదటి భాగం దగ్గరే అడ్డుకుని వివరణకు దిగారు రామ్మూర్తిగారు.

"ఆ 'పారీణ' అనే పదమే పరికరాలంకారం. భక్తులను ఈ భవబంధు సాగరం ఆవలి తీరం చేరవేసే వాడినే గదా 'పారీణ' అనాలి. 'పారీణ' అంటే దాటించేవాడని అర్థం. రెండో పాదంలో వచ్చిన 'సౌమిత్రి' పదం కూడా అలాంటిదే. సీతా 'రక్షణ' సందర్భంలో సముద్రాన్ని ప్రార్థించమని విభీషణుడు రాములవారికి సలహా ఇచ్చిన ఘట్టాన్ని గమనించండి! అశాంత స్వరూపుడైన లక్ష్మణుడు అన్నగారు ఎన్నడూ ఎవరినీ అర్థించడం ఇష్టం ఉండనివాడు. ఆ సోదరుడికి ఆనందం కలిగించే విధంగా 'జలనిధిని ఎండగట్టాలి... ఏదీ... నా ధనుర్బాణాలను ఇలా అందుకో లక్ష్మణా!' అంటూ ఆ కరుణానిధి వీరంగాలు వేయటం సౌమిత్రికి ఎంతో నచ్చిన విషయం. అందుకే అన్నమయ్య ఆ సందర్భానికి తగ్గట్లు రాముడిని 'సౌమిత్రి రామా!' అని సంబోధించాడు. ఇదే పరికరాలంకారం. బైదిబై.... ఇందాక మీరు పాడారే... పాట.. అద్భుతంగా ఉంది. మీ గొంతూ బాగుంది"

కమల ఒక కాఫీ కప్పుతో వచ్చి రామ్మూర్తిగారి కిచ్చింది. ఆమె చూస్తుండగానే ఆ కప్పు రాధమ్మ కందించారు రామ్మూర్తిగారు. రెండు నిమిషాల్లో మరో కప్పుతో రావాల్సి వచ్చింది కమలకు.

"వారం రోజులు... ఈ ఆడిటింగ్ పని... ఇంత చిన్న ఊళ్ళో కాలక్షేపం అవటం కష్టమని భయపడ్డాను, బైలుదేరి వచ్చేటప్పుడు. అనుకోకుండా సంగీతనిధి దొరికిందిక్కడ. మీకు అభ్యంతరం లేకపోతే ఈ నాలుగు రోజులూ మనం సాయంకాలాలు ఇలాగే కలుసుకుందాం. మీ నాన్నగారి మిగతా సాహిత్యం కూడా చదివే భాగ్యం నాకు కల్పించండి!" అంటూ లేచారు రామ్మూర్తిగారు.

రాధమ్మకు కావాల్సింది కూడా అదే!

"వీరి నాన్నగారే నరసింహాచారిగారని మీరెప్పుడూ నాకు చెప్పలేదే?" అనడిగారు రామ్మూర్తిగారు శ్రీనివాసరావుగారిని లోపలికి పిలిచి.

ఆ గొంతులోని నిష్ఠూరాన్ని పెద్దాయన గమనించకపోలేదు. పై అధికారుల ముందు ఏ మోతాదులో తమ ఇష్టాఇష్టాలను ప్రకటించాలో తెలియనంత అమాయకుడు కారాయన.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*


కర్లపాలెం హనుమంతరావు

ప్రత్యేక రచన

# వర్ధంతి వేళ ఘననివాళి

– ఎమ్బీయస్ ప్రసాద్
(ఫిబ్రవరి 26, 2012)

ముళ్లపూడి వెంకటరమణగారి ప్రథమ వర్ధంతి ఫిబ్రవరి 24 న జరిగింది. 2011 జయంతి నాటికి 'ముక్కోతి కొమ్మచ్చి' రిలీజ్ చేశాం కాబట్టి ఆయన ఆత్మకథ 'కోతికొమ్మచ్చి'కి సీక్వెల్‌గా 'కొసరుకొమ్మచ్చి' వర్ధంతి సమయానికి రెడీ చేద్దామనుకున్నాం కానీ కాలేదు. వర్ధంతి సీదాసాదాగానే వెళ్లిపోతోందన్నమాట అనుకుంటూ వుంటే 'రచన' శాయిగారు రమణగారి హంసగీతం 'శ్రీరామరాజ్యం' స్క్రిప్టు–స్టోరీబోర్డ్‌తో ఓ 'ఘన'మైన పుస్తకాన్ని సిద్ధం చేసి రిలీజ్ చేశారు. అరఠావు సైజులో 472 పేజీల పుస్తకం




అది. దానిలో 48 పేజీలు ఆర్టు పేపరు మీద ముద్రించిన కలర్ పేజీలు. గతంలో సినిమాలకు వెండితెర నవలలు విడుదల చేసేవారు. సినిమా ఎలా ఆడినా వెండితెర నవలల కారణంగా అవి చరిత్రలో నిల్చిపోయేవి. పోనుపోను సినిమాల మీద కోట్లు ఖర్చు పెట్టినవారు కూడా వేలు ఖర్చు పెట్టి వెండితెర నవలలు ముద్రించడం మానేశారు.

మేం 'హాసం' నడిపే రోజుల్లో ఆ ప్రక్రియను పునరుద్ధరించడానికి మా వంతు కృషి మేం చేశాం. 'హాసం పబ్లికేషన్స్' ప్రారంభించాక ముళ్లపూడి వారు రాసిన మూడు వెండితెర నవలలు – 'ఇద్దరు మిత్రులు', 'భార్యాభర్తలు', 'వెలుగు నీడలు' పబ్లిష్ చేశాం. శాయిగారు వేసినది మాలా వెండితెర నవల కాదు. స్క్రిప్టు ! దానితో బాటు స్టోరీబోర్డూ..! వెండితెర నవల అంటే సినిమా మాటలు–పాటలు యిస్తూ ఓ నవలలా వర్ణనలతో రాస్తారు. స్క్రిప్టు అంటే రెండు కాలమ్స్‌లో వుంటుంది. మొదటి కాలమ్‌లో దృశ్యం జరిగే స్థలకాలాలు, చేయవలసిన నటన గురించి సూచనలు వుంటాయి. రెండో కాలమ్‌లో ఏ పాత్ర ఏ డైలాగు చెప్పాలో రాసి వుంటుంది. ఉదాహరణకి సీను నెం. 39 తీసుకోండి (ఇది ఫైనల్ ఎడిటింగులో తీసేసినట్టున్నారు).

63

**సీన్ నెం. 39**

రామమందిరం:
మసక వెలుగులో స్తంభం దగ్గర
రామడు నిలిచి ఉన్నాడు.
రూపం తెలియటం లేదు.

ఓ. బి.
కౌసల్య : రామా! శుభవార్త!

ఒక్కసారిగా మందిరంలో వెలుగు చిమ్మింది.
కౌసల్య వచ్చింది.

కౌసల్య : మగబిడ్డ – సుఖ ప్రసవం.

రాముడు సంభ్రమంగా
చూశాడు.
పక్కకు తిరిగి

కౌసల్య : నాయనా సౌమిత్రీ! రా, అన్నకు వందనం చేసి ఆశీస్సులందుకో.

లక్ష్మణుడు లోపలికి వచ్చాడు.


*'రామమందిరం'లో మసక వెలుగులో స్తంభం దగ్గర రాముడు నిలిచివున్నాడు. రూపం తెలియటం లేదు'* అని మొదటి కాలమ్‌లో రాసి వుంటుంది. రెండో కాలమ్‌లో *'ఓ.బి. కౌసల్యః రామా! శుభవార్త!'* అని వుంటుంది. (ఓ.బి. అంటే మనిషి కనబడకుండా బయట నుండి వినబడే డైలాగు అన్నమాట). దాని తర్వాత మొదటి కాలమ్‌లో *'ఒక్కసారిగా మందిరంలో వెలుగు చిమ్మింది. కౌసల్య వచ్చింది'* అని వుంటుంది. రెండో కాలమ్‌లో *'కౌసల్యః మగబిడ్డ–సుఖప్రసవం'* అని వుంటుంది. దాని తర్వాత లైనులో *'రాముడు సంభ్రమంగా చూశాడు. కౌసల్య పక్కకు తిరిగి..'* అని వుంటుంది. రెండో కాలమ్‌లో *'కౌసల్యః నాయనా సౌమిత్రీ! రా, అన్నకు వందనం చేసి ఆశీస్సులందుకో'* అని వుంటుంది. ఆ తర్వాత మొదటి కాలమ్‌లో *'లక్ష్మణుడు లోపలకి వచ్చాడు. రాముడు సంగతి గ్రహించి సర్దుకున్నాడు. లక్ష్మణుడు మోకరిల్లి వందనం చేశాడు. రాముడు రెండు చేతులూ తమ్ముడి తలపైన వుంచి దీవించాడు'* అని వుంటుంది.

ఇది రమణగారు రాసిన విధానం. సినిమాలో వున్న 80 సీన్లూ యిలా చెప్పుకుని వస్తే 120 పేజీలు వచ్చింది. ఈ స్క్రిప్టును ఆధారం చేసుకుని బాపుగారు స్టోరీబోర్డు ఎలా తయారుచేసుకున్నారో యింకో 300 పేజీలు చెప్తాయి. ఈ స్టోరీ బోర్డులో ఒక్కో సీనుకి కొన్నేసి పేజీలుంటాయి. మొదటి షీటులో సినీ నిర్మాణ సంస్థ, సినిమా పేరు, సీను సంఖ్య వుంటాయి. లొకేషన్, ఏ సమయంలో తీస్తున్నారు, ప్రీవియస్ సీనులో వున్న విషయం, నెక్స్‌ట్ సీనులో రాబోయే విషయం వుంటాయి. ఆ సీనులో ఏయే పాత్రధారులు వుండాలో రాసి వుంటుంది. దాని కింద స్పెషల్ ప్రాపర్టీస్ అని ప్రత్యేకంగా వుండి తీరాల్సినవి కొన్ని రాస్తారు. మూడో సీనులో చూడండి (పేజీ 130) వెల్లగొడుగు, చామరాలు, సింహాసనంతో బాటు కోవిదార జండా (ఇక్ష్వాకుల జండా అది) అని రాసి అది ఎలా వుంటుందో బాపుగారు బొమ్మ గీసి చూపారు. (సినిమా చూసేటప్పుడు అది మనం గుర్తించే వుండం. అయినా దర్శకులు అంత విపులంగా రాసుకుంటారు) కెమెరా మూవ్‌మెంట్స్ కూడా ఒక్కోప్పుడు రాసుకున్నారు. *'ప్యాన్', 'క్లోజ్ షాట్', 'క్రేన్', 'ట్రాక్', 'టాప్ యాంగిల్'....* యిలా!

బాపుగారు చిత్రకారులు కాబట్టి షాట్ డివిజన్ రాసుకుని అది తెరపై ఎలా కనబడాలో బొమ్మలు గీసుకుంటారు. పేజీలో ఎడమచేతి వైపు బొమ్మ గీసుకుని, కుడిచేతి వైపు యాక్షన్, డైలాగులు రాసుకుంటారు. దర్శకులందరూ బొమ్మలు గీయరు. నేను విన్నంతవరకు తొలితరం రష్యన్ దర్శకుడు ఐసెన్‌స్టీన్ *('బాటిల్‌షిప్ పోటెమ్‌కిన్'),* సత్యజిత్ రాయ్, ఆ తర్వాత బాపు – వీళ్లు ముగ్గురికే

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.





పూర్తిగా బాపుగారి దస్తూరీలో – రచయిత, వసుంధర, జంపాల చౌదరి గారల ముందుమాటలతో – 1/4 డెమీ సైజులో 42 పేజీలతో అతితక్కువ ధరకు లభ్యం!
'ఒకే ఒక్క మిథునం' పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి!
10 కాపీలూ ₹ 300/–లకే లభ్యం! ఎమ్.ఓ./మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ₹ 300/– పంపితే, ఖర్చులు భరించి రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. V.P.P. పద్ధతి లేదు!
Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad" and sent to : Vahini Book Trust, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

# ADVANCE BOOKING OPENED

**భారతీయ చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఒక చిత్ర నిర్మాణం గురించి రచయిత, దర్శకుడు చేసిన 'హోమ్‌వర్క్' విశ్వరూపాన్నీ, నిర్మాణ కార్యక్రమాల్నీ సమగ్రంగా ప్రతిబింబించిన విశిష్ట గ్రంథరాజం!!**

సైజు : 1/4 డెమీ
పేజీలు : 472
(48 పేజీలలో ఆర్ట్ పేపర్ మీద వర్ణచిత్రాలు)



వెల :
₹ 800/- :: $100
మాత్రమే!

## మచ్చుకి కొన్ని ప్రత్యేకతలూ - లాభాలూ!

❖ రచయిత ముందు రాసిన స్క్రిప్టు సినిమా చిత్రీకరణ పూర్తయే సరికి మార్పులు చేర్పులు చేసుకోవడం సహజం. అసలు సిసలు స్క్రిప్టు చదివి ఆనందించే అవకాశం!

❖ భారత చలనచిత్ర రంగంలో సత్యజిత్ రే తర్వాత సినిమా చిత్రీకరణ కోసం సమగ్ర వివరాలతో సచిత్రంగా 'స్టోరీబోర్డ్'ను స్వహస్తాలతో తయారుచేసుకోవడం ఒకే ఒక్క బాపుగారికే స్వంతం! దాదాపు 300 పేజీల 'స్టోరీబోర్డ్' సొంతం చేసుకునే అదృష్టం!

❖ స్పెషల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ లాంటి మాటలను వినడమే! ఇప్పుడు వాటిని రూపొందించడానికి దర్శకుని కృషి గురించి తెలియజెప్పే వివరాలు తెలుసుకునే సౌలభ్యం!

❖ హనుమంతుడు ఆకాశంలో ఎగరడాన్ని ఎలా చిత్రీకరిస్తారు? కుశ లవులు చెట్ల ఊడలు పట్టుకుని అడవిలో ఎలా ఊగుతారు? సీతారాముల అయోధ్యా నగర ప్రవేశాన్ని ఎలా చిత్రీకరిస్తారు? - ఇలాంటి ఎన్నో సందేహాలకి 'అస్త్రోపదేశం - స్టోరీబోర్డ్', వర్ణచిత్రాలు సమాధానాలు చెప్తాయి!

❖ రచయిత తొలిగా రాసిన పాటలు సినిమాలో చాలా సందర్భాల్లో పూర్తిగా ఉండవు. 'పూర్తి' పాటల సాహిత్యం చదువుకునే భాగ్యం!

❖ కొన్ని సన్నివేశాలు చిత్రీకరణ జరుపుకున్నా అవి నిడివిలాంటి అనేకానేక కారణాలవల్ల విడుదలయిన చిత్రంలో కనబడవు. అవన్నీ దర్శించే గొప్ప అవకాశం!

❖ సినిమా సెట్ల కోసం, గ్రాఫిక్స్ కోసం చిత్రకారుడు శ్రీ సురేష్ రూపొందించిన చిత్రాలు, శిల్పరూపాలు మరో ఆకర్షణ!

❖ యుద్ధ సన్నివేశాల చిత్రీకరణకు దర్శకుని ఊహాకల్పన ; యానిమేషన్, గ్రాఫిక్స్ వారికి ఇచ్చిన సూచనలు, సలహాలు, సవరణలు ఏమిటున్నవి తెలుసుకోగలగడం!

❖ షూటింగ్ సన్నివేశాల రంగుల చిత్రాలు ఎన్నో చిత్రంలో కనిపించని నటీనటుల హావభావాల అపురూప వర్ణచిత్రాలు!

❖ శ్రీరామ పాత్రధారి బాలకృష్ణగారి విభిన్న నవరస హావభావాల వర్ణచిత్రాలు మరీ ప్రత్యేకం!

❖ అపురూప దృశ్యకావ్యం 'శ్రీరామరాజ్యం' చిత్ర నిర్మాణ రథసారథి శ్రీ యలమంచిలి సాయిబాబుగారి నిర్మాణతకు దర్పణం!

❖ బాపు రమణల సినీ విశ్వరూపానికి ప్రతిబింబం!

చిత్ర రచయిత శ్రీ ముళ్లపూడి వెంకటరమణగారి ప్రథమ వర్ధంతి, 'శ్రీరామరాజ్యం' శతదినోత్సవం ఫిబ్రవరి 24, 2012న కావడం కాకతాళీయం! అదే రోజున 'శ్రీరామరాజ్యం :: స్క్రిప్టు - స్టోరీబోర్డ్' గ్రంథం విడుదలయింది.

ప్రతి అభిమానీ స్వంతం చేసుకోవాల్సిన అపురూప గ్రంథం ఇది!
ఈ గ్రంథం స్వంతంచేసుకోదలచుకున్నవారు
ఎడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సిందే తప్పదు!

**ముఖ్యగమనిక :**

తొలి విడత ప్రింటయిన కాపీలు అయిపోయినవి.
మలి విడత ప్రింట్ అవుతున్న కాపీలు
కావల్సిన వారి కోసమే ఈ ప్రకటన!

ఇది వాహిని బుక్ ట్రస్ట్ వారి 101వ ప్రచురణ!

కాపీ ఒక్కంటికీ రు.800/- చొప్పున ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి, రిజిష్టరు పోస్టులో పంపడం జరుగుతుంది.
V.P.P. పద్ధతి లేదు.
Cheque / DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'

వాహిని బుక్‌ట్రస్ట్

Ph : 040 - 2707 1500
e mail : rachanavahini@gmail.com
Mailing Address:
VAHINI BOOK TRUST
1-9-286/2/P, Vidyanagar
Hyderabad - 500 044